బోనాలు..తెలంగాణ సంస్కృతికి ప్రతీక

చిక్కడపల్లి : బోనాల ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముఠా గోపాల్

గోల్కొండలో జగదాంబిక మహంకాళి ఎల్లమ్మకు పట్టువస్త్రాలు, ఒడిబియ్యం తీసుకువెళ్తున్న ఈవో శ్రీనివాస్‌రాజు, కులవృత్తుల సంఘం అధ్యక్షుడు సాయిబాబాచారి

చిక్కడపల్లి, ఆగస్టు 4 : బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులోని తెల్ల ఉప్పలమ్మ ఆలయంలో ఆదివారం బోనాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బోనాలు నిలుస్తాయన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకట కృష్ణ రావు(బబ్లూ) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ రవి చారి, హాస్‌ఫెడ్ డైరెక్టర్ కిషన్ రా వు, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, కోశాధికారి ఎంఎస్ రావు, వాకర్స్ క్లబ్ అధ్యక్ష, ప్ర ధాన కార్యదర్శులు వివేక్.బి. వెంకట్‌స్వామిగౌడ్, ఎస్సీ కమిషనర్ సభ్యుడు లక్ష్మీనారాయ ణ, బీఆర్ఎస్ నాయకులు ఆర్. జయదేవ్, ర మేశ్ రెడ్డి, నితిన్, వివిధ పార్టీలనాయకులు కాసాని ఆనంద్, రాయపాటి రవి, భగత్ పాల్గొన్నారు.

గోల్నాక శాంతినగర్‌లో పాల్గొన్న ప్రముఖులు

మహంకాళి అమ్మవారికి మారుబోనం సమర్పిస్తున్న భక్తులు

ముగిసిన ఆషాఢ బోనాలు

ఆషాఢమాస బోనాలు ఆదివారం ముగిశాయి. తొట్టెల నారాయణ స్వామి ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్ బండ్ నుంచి లిబర్టీ వద్ద ఉన్న నల్ల పోచమ్మ ఆలయం వరకు భారీ తొట్టెల ఉరేగింపు బ్యాండ్ మేళాలతో నిర్వహించారు. కార్యక్రమనికి ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ కార్పొరేటర్ టి.రవీందర్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకుడు రాజశేఖర్ ముదిరాజ్, తొట్టెల నారాయణ స్వామి కుటుంబ సభ్యులు నర్సింగ్‌రావు, కాలిదాస్, నాగేశ్, రామకృష్ణ పాల్గొన్నారు.

మెహిదీపట్నం : ఆషాఢ బోనాలు గోల్కొండ కోటపై ఉన్న జగదాంబిక మహంకాళి ఆలయంలో ఆదివారం 9 వ పూజతో ముగిశాయి. బలిగంప, గావు, కుంభహారతి నిర్వహించారు. ఆలయ కమిటీ సలహాదారు సిరుగుమల్లె రాజువస్తాద్, బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్, ఈవో శ్రీనివాస్ రాజు, సభ్యులు కె.చంటి బాబు, గరిశె నరేశ్, రాకేశ్, కామళ్ల రాధిక, రేణుక, శోభాపాండే, కులవృత్తుల సంఘం అధ్యక్షులు బి. సాయిబాబాచారి, పూజారులు సర్వేశ్ చారి, సురేశ్ చారి ముగింపు పూజల్లో పాల్గొన్నారు. శాంతి, భద్రతలను గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ నేతృత్వంలో గోల్కొండ ఇన్‌స్పెక్టర్ పోలెసైదులు పర్యవేక్షించారు.

గోల్కొండలో బందోబస్తును పర్యవేక్షిస్తున్న ఏసీపీ సయ్యద్ ఫయాజ్

అన్నదానం..

అంబర్‌పేట : ఆషాఢమాసం.. అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని అమ్మవారి ఆలయాల వద్ద మారుబోనాలను సమర్పించారు. నల్లకుంట డివిజన్ రత్నానగర్‌లో రత్నా నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బోనాలను సమర్పించారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంఘం ప్రతినిధులు కిశోర్‌కుమార్, పి. నర్సింగ్ పాల్గొన్నారు. అలాగే గోల్నాక డివిజన్ శాంతినగర్‌లో నల్లపోచమ్మ అమ్మవారికి మారు బోనం సమర్పించారు. దూసరి శ్రీనివాస్‌గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ రావు, ప్రతినిధి చిక్క దేవదాసు, నిర్వాహకులు భూపతి లక్ష్మన్, రెడపాక రాము పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

గోల్కొండలో అమ్మవారికి బోనాలు తీసుకువెళ్తున్న యువతి

గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్‌ను సన్మానిస్తున్న లంగర్‌హౌస్ బస్తీ సంక్షేమ సంఘం నాయకులు కృష్ణాయాదవ్, మాజీ చైర్మన్లు గోవింద్ రాజ్, వసంత్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు చంటిబాబు, నరేశ్, రాకేశ్

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

నానల్‌నగర్ డివిజన్ సాలార్జంగ్ కాలనీకి చెందిన నారాయణ చంద్ర బెహరాకు సీఎం రిలీఫ్ ఫండ్‌లో మంజూరైన రూ.37,500 చెక్కును ఆదివారం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ టోలిచౌకిలోని తన కార్యాలయంలో అందించారు.

- మెహిదీపట్నం

1969 ఉద్యమకారులకు పెన్షన్లు ఇవ్వాలి

కాచిగూడ : 1969 తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్లు ఇవ్వాలని 1969 తెలంగాణ విద్యార్థి జేఏసీ కన్వీనర్ ఎస్. గోపాల్‌రావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నింబోలిఅడ్డా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యమకారులు 75 ఏండ్లకు పైబడి ఉండడంతో అనారోగ్య, ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారన్నారు. పెన్షన్, ఉచిత వైద్యం, ఇండ్ల స్థలాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

హుండీ లెక్కింపు

కాచిగూడ : నల్లకుంట డివిజన్ గోల్నాక చర్చిలైన్‌లోని నల్లపోచమ్మ ఆలయ హుండీని ఆలయ సభ్యుల సమక్షంలో లెక్కించారు. గత బోనాల నుంచి ఈ బోనాల వరకు రూ.1,50,025 వచ్చాయని ఆలయ అధ్యక్షుడు రంగయ్య తెలిపారు. ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు స్వామి, వినోద్‌చారి, చైర్మన్ నగే శ్, కోశాధికారి రాము, సైదులు, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయ ప్రతినిధులు అన్నదానం చేశారు.

అమావాస్యను పురస్కరించుకుని గోశాలలో పూజలు చేశారు. ఇమ్లిబన్ గోశాలలో బజరంగ్‌సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు, రజని శ్రీరామోజు, యెర్రం శ్రీనివాస్, సునీల్ అగర్వాల్, అరుణ్‌సింగ్, కాజల్ కుష్వాహ, కరణ్, నరేశ్, అశీశ్, అస్మిత్ అగర్వాల్ గోవులకు గ్రాసం తినిపించారు.

-అబిడ్స్

స్పీకర్‌కు సన్మానం

ఆషాఢ బోనాలను విజయవంతంగా నిర్వహించడంలో అన్నీ రకాల సహాయ సహకారాలు అందించినందుకు గోల్కొండ జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయ కమిటీ సలహాదారు సిరుగుమల్లె రాజువస్తాద్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మజహర్, పరమానందం, మురళి పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

అంబర్‌పేట : రత్నానగర్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్

పురానాపూల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య నాడు నిర్వహిస్తున్న అన్నప్రసాదం, గో పోషణలో భాగంగా తాళ్లగడ్డ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో పాల్గొన్న వైశ్య ప్రతినిధులు గుండా సురేశ్, జై యాదగిరి, సీహెచ్. గోవింద్, చైర్మన్ జాల్వాడి ధనుంజయ గుప్త, యాద శ్రీనివాస్ గుప్త

– కార్వాన్

నృత్యపూర్ణిమ మహోత్సవం

కనకదుర్గ నృత్యవిభావరి ఆధ్వర్యంలో చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో నృత్య పూర్ణిమ మహోత్సవం జరిగింది. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలెటి దామోదర్ గుప్త ముఖ్యఅతిథిగా పాల్గొని వైకే నాగేశ్వరరావు స్మారక అవార్డును బి. వెంకట్ రెడ్డికి ప్రదానం చేశారు. ప్రొ. భావతుల సేతూరామ్, వోలేటి రంగమణి, పశుమర్తి షేషుబాబు గురుసత్కారం చేశారు. సంస్థ నిర్వాహకులు నిర్మల ప్రభాకర్, పి. అంజిబాబు, లక్ష్మీనారాయణ, వనజ ఉదయ్, శ్రీవల్లిశర్మ, మోహన్‌గాంధి పాల్గొన్నారు.

- ముషీరాబాద్

బీసీ రిజర్వేన్ల కోసం సవరణ చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న గుజ్జ సత్యం

కాచిగూడ, ఆగస్టు 4: కేంద్ర ప్రభుత్వం జనాభా దమాషా ప్రకారం బీసీలకు రిజర్వేన్లు కల్పించడానికి పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో బీసీ సంఘాలు, కుల సంఘాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సత్యం మాట్లాడుతూ.. బీసీ సమస్యల సాధనకై 5,6,7 తేదీల్లో గుజ్జ సత్యం ఆధ్వర్యంలో వేలాది మందితో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు.. ముఖ్యఅతిథులుగా రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, వివిధ రాజకీయపార్టీల పార్లమెంట్ సభ్యులు, ప్రముఖులు పాల్గొనన్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందగోపాల్, రామకృష్ణ, సురేశ్ పాల్గొన్నారు.

రాజ్‌గోపాల్ ప్యానల్ విజయం ఖాయం

మేరు సంఘం ఎన్నికల్లో కీర్తి రాజ్‌గోపాల్ ప్యానల్ విజయం సాధించడం ఖాయమని మేరు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పోటీ చేస్తున్న కె.వెంకటేశ్ మేరు అన్నారు. పురానాపూల్ కోకతట్టిలో మేరు సంఘం హైదరాబాద్ జోన్ –1 అధ్యక్షుడు జి.శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి వెంకటేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వెంకటేశ్ మేరు మాట్లాడుతూ.. సంఘం ఎన్నికల కోసం రాష్ట్రంలోని మేరు కులస్తులు ఎదురు చూస్తున్నారని ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న రాజ్‌గోపాల్ ప్యానల్‌కు చెందిన సభ్యులను గెలిపించడానికి రాష్ట్రంలోని మేరు కులస్తులందరూ సంపూర్ణ మద్దతును తెలుపుతున్నారన్నారు.

- అబిడ్స్

అసోసియేషన్ సంబురాలు

నవభారత్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ 25 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుఫానగర్‌లో అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్‌రెడ్డిని నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు మనోహర్ గైక్వాడ్, శశిరాజ్ సింగ్, శ్రీశైలం, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

- అబిడ్స్

ఇద్దరు పిల్లలతో.. తల్లి అదృశ్యం

ఇద్దరు పిల్లలు.. ముస్కాన్ బేగం

కార్వాన్, ఆగస్టు4 : ఓ మహిళ తన ఇద్దరు పిల్లలతో అదృశ్యమైన ఘటన టప్పాచబుత్రా పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ రాములు తెలిపిన వివరాల ప్రకారం..యూసుఫ్‌నగర్ బస్తీకి చెందిన బిలాల్‌కు ముస్కాన్‌బేగంతో వివాహం జరిగింది. వీరికి బాబు(3), పాప(10 నెలలు) ఉన్నారు. జూలై 27న ముస్కాన్‌బేగం రాత్రి 8 గంటల ప్రాంతంలో పిల్లలతో ఇంట్లో నుంచి వెళ్లింది. తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించారు. ఫలితం లేక పోవడంతో ఓ వ్యక్తిపై అనుమానం ఉన్నట్లు పోలీసులకు ముస్కాన్ అత్త ఫాతిమాబేగం ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ. యాదయ్య తెలిపారు. 8712568955లో ఆచూకీ తెలిసిన వారు సంప్రదించాలని పోలీసులు కోరారు.

భర్తతో గొడవపడి..

కాచిగూడ : భర్తతో గొడవపడి ఇద్దరు పిల్లతో భార్య అదృశ్యమైన ఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. ఎస్సై హెచ్. నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణానగర్‌కు చెందిన మహ్మద్ నహీం, భార్య ఫర్జానాబేగంకు ఇద్దరు పిల్లలు అమీనా(8), ఖదీయా(4). తరుచుగా భార్యాభర్తలు గొడవ పడుతుంటారు. జూలై 25న భర్తతో గొడవపడి పిల్లలతో కలిసి ఫర్జానాబేగం ఇంట్లోంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో భర్త కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

డిగ్రీ విద్యార్థి అదృశ్యం

డిగ్రీ విద్యార్థిని అదృశ్యమైన ఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ వివరాల ప్రకారం.. బర్కత్‌పులోని మిలీనియం అపార్ట్‌మెంట్‌కు చెందిన రాజు కూతురు మాధవి డిగ్రీ చదువుతున్నది. శనివారం ఉదయం ఇంట్లోంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు స్నేహితుల ఇండ్లలో వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో తండ్రి కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. వెళ్లే సమయంలో క్రీమ్ రంగు టాప్, ఎరుపు లెగ్గింగ్ ధరించి, ఎత్తు 5.3 ఉన్నట్లు పోలీసులు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్సై తెలిపారు.

ఆముదాల మురళికి.. పురస్కారం

రవీంద్రభారతి, ఆగస్టు 4 : పద్మశ్రీ డా.ఆశావాది ప్రకాశరావు 81వ జయంతి వేడుకలను పురస్కరించుకొని చి.బోరెల్లి హర్ష అష్టావధానం ఆదివారం రవీంద్రభారతిలోని సమావేశం మందిరంలో జరిగింది. ఆశావాది సాహితీ కుటుంబ స్మారక పురస్కారం ఆముదాల మురళికి ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన చంతా రామకృష్ణారావు, కె.సాగర్‌రావు, డా.ఆచార్య ఫణీంద్ర, మాచవోలు శ్రీధర్‌రావు, నండూరి విద్యారణ్య స్వామి, కళారత్న గొల్లపల్లి జయన్న పాల్గొని మురళికి స్మారక పురస్కారాన్ని బహూకరించారు. అనంతరం చింతా రామకృష్ణారావు ఛందోభాషణం ప్రేక్షకులను ఆకట్టుకున్నది.

సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాలి

చిక్కడపల్లి, ఆగస్టు 4 : సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలిమారు మఠాధీశులు విద్యాదీశ తీర్థస్వామి అన్నారు. కర్ణాటక నాట్యరంగం ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అయోధ్య రామ్‌లాల్ విగ్రహ రూపశిల్పి అరుణ్ యోగిరాజ్ సన్మానం చేశారు. కర్ణాటక నాట్య రంగ అధ్యక్షుడు మంజా కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చిక్కడపల్లి, ఆగస్టు 4 : పార్సిగుట్ట ఈస్ట్ మున్సిపల్ కాలనీలో జీహెచ్ఎంసీ మినీస్పోర్ట్స్ క్యాంప్లెక్స్‌లో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ అన్నారు. ఆదివారం జయసింహ స్టేడియంను సందర్శించి, సికింద్రాబాద్ జడ్సీ రఘుకిరణ్‌తో మాట్లాడారని, వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో క్రీడాకారులు బి. శ్రీనివాస్, పి.శ్రీధర్‌రెడ్డి, పరమేశ్వర్, సోమేశ్వర్‌రావు, చారి, రవిగౌడ్, మనోజ్ పాల్గొన్నారు.

ప్రజలకు కానుకగా రాజ్యాంగం(సంక్షిప్త) గ్రంథం

సుల్తాన్‌బజార్, ఆగస్టు 4. పాలకులు తప్పులు చేస్తే సరిదిద్దే బాధ్యత ప్రజలే తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ జి. రాధారాణి అన్నారు. హనుమాన్‌టేక్డీలోని బీసీ సాధికారత భవన్‌లో బీసీసీఈ ఇన్‌చార్జి, కవి, జర్నలిస్ట్ ఇంద్రవెళ్లి రమేశ్ సమన్వయ కర్తగా నిర్వహించిన బీసీసీఈ చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యుడు తూళ్ల దేవేందర్‌గౌడ్ సంక్షిప్తంగా ప్రచురించిన భారత రాజ్యాంగం గ్రంథావిష్కరణ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ జి. రాధారాణి గ్రంథాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ రియాజ్, ఢిల్లీ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు ఐ. తిరుమలి, ఉమ్మడి హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్రకుమార్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ నాగమ్మ పూలే, బహుజన ఫ్రంట్ నేత నల్లా సూర్యప్రకాశ్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, దిగంబర కవి నగ్నముని, సీఎల్ఎన్ గాంధీ పాల్గొన్నారు.

సంఘసేవకురాలు అరికపూడి కృష్ణకుమారి సంస్మరణ సభ ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జరిగింది. గాన సభ అధ్యక్షుడు కళాజనార్దన మూర్తి ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అరికపూడి విజయ్‌కుమార్, మహారాజు, రామకృష్ణ, మాస్టార్జి పాల్గొన్నారు.

- ముషీరాబాద్

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ అంధుల సమాఖ్య నేతలు

రవీంద్రభారతి, ఆగస్టు 4: మలక్‌పేట ప్రభుత్వ అంధ పాఠశాలలో చదువుతున్న 8 సంవత్సరాల అంధ బాలికపై జరిగిన అత్యాచార ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ చేపట్టాలని జాతీయ అంధుల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వీరరాఘవన్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై విద్యాశాఖ, దివ్యాంగుల వెల్ఫేర్ శాఖ తీవ్ర నిర్లక్ష్యం చూపాయని మండిపడ్డారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ ఘనటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినా, బాలిక కుటుంబానికి న్యాయం జరగేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బాలికకు రూ.50లక్షల పరిహారం, ఆమె తల్లిదండ్రులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దివ్యాంగ శాఖ అధికారులను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. బాలికల బాత్‌రూంలు శుభ్రం చేయడానికి పురుషులను నియమించడం సరికాదని, మహిళలను నియమించాలన్నారు. వీహెచ్పీస్ జాతీయ అధ్యక్షుడు గోపాల్, సమాఖ్య నేతలు జి.అర్జున్, పి.శ్రీనివాస్, కె.తిరుపతయ్య, నారాయణ రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బాలుడి మృతికి కారణమైన డ్రైవర్ అరెస్ట్

మెహిదీపట్నం : బాలుడి చావుకి కారణమైన కారు డ్రైవర్‌ను గోల్కొండ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం ఇబ్రహీంబాగ్‌లో కారు బైక్‌ను ఢీకొట్టడంతో 7 ఏండ్ల బాలుడు మృతి చెందాడు. పోలీసులు విచారణ చేపట్టి మృతికి కారణమైన డ్రైవర్‌ను పట్టుకున్నారు. షేక్‌పేట్ మారుతీనగర్‌కు చెందిన శ్రీనాథ్(22) డిగ్రీ చదువుతున్నాడు. ఇతడు శనివారం తన కారుతో బైక్‌నుఢీకొట్టడంతో సూర్య మృతిచెందగా, అతడి తండ్రి రమేశ్‌కు గాయాలయ్యాయి. ఆదివారం శ్రీనాథ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

అబిడ్స్‌లో అగ్ని ప్రమాదం

అబిడ్స్ : మరమ్మతులు చేపడుతున్న ఓ వాణిజ్య భవనంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న ఘటన అబిడ్స్ పరిధిలో జరిగింది. తాజ్‌మహల్ హోటల్ పక్కనే ఉన్న ఓ భవనంలో మరమ్మతు పనుల నిమిత్తం వెల్డింగ్ పనులు చేస్తుండగా.. నిప్పు రవ్వలు పక్కనే ఉన్న సామగ్రిపై పడటంతో మంటలు చెలరేగాయి. అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఆ సమయంలో భవనంలో ఎవరూ లేక పోవడంతో ప్రమాదం తప్పింది.

దొడ్డి కొమరయ్యపై మరిన్ని చిత్రాలు రావాలి

చిక్కడపల్లి, ఆగస్టు 4 : భూమి కోసం, భుక్తి కోసం తన ప్రాణాల్ని త్యాగం చేసిన తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పై మరిన్ని చిత్రాలు రావాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దొడ్డి కొమురయ్య చిత్ర నిర్మాణం కృతజ్ఞత సభ నిర్వహించారు. దొడ్డి కొమరయ్య సొసైటీ అధినేత ఎం.సేనాపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఎల్లికట్టె విజయ్‌కుమార్‌గౌడ్, దాసురాం నాయక్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు డి.మల్లయ్య, లోక్ సత్తా నేతా శ్రీనివాస్, అనీత, అరెకటిక సంఘం అధ్యక్షుడు బి.అశోక్‌కుమార్.పర్వతాలు, బైండ్ల పరశురాములు పాల్గొన్నారు.

కేరళ బాధితుల కోసం అబిడ్స్‌లో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన విరాళాల సేకరణలో పాల్గొన్న నారాయణ